ప్రజాశక్తి

శనివారం 13 జనవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగి మంట వేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

ప్రతి ఇంటా సిరుల 'సంక్రాంతి'

8లో



అంగన్‌వాడీల సమ్మెనుద్దేశించి మాట్లాడుతున్న హనీఫ్

అంగన్‌వాడీలను రోడ్డున పడేయటం అన్యాయం

సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

8లో

ముఖ్యనేతలు దూరం..

- కొండపి, సంతనూతలపాడు సమావేశాలకు బాలినేని, మాగుంట గైర్హాజరు
- ఎమ్మెల్యే టిజెఆర్ కూడా సమావేశానికి రాని వైనం
- హైదరాబాద్‌లోనే బాలినేని.. ఒంగోలులోనే ఉన్న మాగుంట
- హాజరైన నేతలతోనే సమావేశాలు నడిపిన విజయసాయిరెడ్డి



కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిచయ కార్యక్రమంలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

వైసిపిలో నాయకత్వ సంక్షోభం తీవ్ర మైంది. పార్టీలో ముఖ్య నేతల భవితవ్యంపైనే ఆందోళనకర పరిస్థితులు కనిపిస్తున్నాయి. పార్టీకి వెన్నుదన్నుగా ఉన్న ఇద్దరు కీలక నేతలు జిల్లా ఎన్నికల వ్యవహారాలతో ముడిపడి ఉన్న సమావేశాలకు దూరంగా ఉన్నారు. ఇదే పార్టీలో పెద్ద చర్చకు దారితీస్తోంది. టిక్కెట్ల వ్యవహారంలో జిల్లా నేతలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో పాటు కనీసం సిఎం జగన్‌ను కలిసే అవకాశం కూడా ఇవ్వనందునే వీరిద్దరూ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ ఇద్దరు నేతలు ఎవరో చెప్పాల్సిన అవసరం లేదు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి.. ఈ ఇద్దరూ శుక్రవారం నాడు జిల్లాలో జరిగిన రెండు నియోజకవర్గ సమావేశాలకు దూరం ఉన్నారు. కొండపిలో మంత్రి ఆదిమూలపు సురేష్, ఒంగోలులో సంతనూతలపాడు ఇన్‌ఛార్జి మంత్రి నాగార్జున పరిచయ సమావేశాలు పార్టీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి నేతృత్వంలో జరిగాయి. ఈ ఇద్దరినీ పార్టీ నుంచి పిలిచారు. అయినా రాలేదు. ఇద్దరూ దూరంగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా పార్టీ వర్గాలకు తెలిసినవే. ముందుగానే ఈ విషయం తెలిసినా అధిష్టానం పెద్దలు కూడా పట్టించుకోలేదు. కలిసి వచ్చిన నేతలతో పార్టీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సమావేశాలు నిర్వహించారు. కొండపిలో ఆ నియోజకవర్గం సమావేశం ▶ 2లో

ముఖ్యనేతలు దూరం..

(మొదటిపేజీ తరువాయి)

జరగ్గా తన పార్లమెంటు పరిధిలో ఉన్నా ఎంపీ మాగుంట వెళ్లలేదు. సమావేశం జరుగుతున్న సమయంలో ఆయన ఒంగోలులోనే పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డిని కూడా కలవలేదు. అధిష్టానం తీరుపై ఎంపీ మాగుంట ముభావంగానే కనిపించారు. కొండపిలో సమావేశం జరిగే సమయంలో ఆయన తన కార్యాలయంలోనే ఉన్నారు. అధిష్టానం తనకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదనే భావనలో మాగుంట రగిలిపోతున్నారు. టిక్కెట్ లేదని తేల్చేయడంతో ఆయన దాదాపుగా వైసిపి కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లే. అయితే మూడో జాబితాలో కొన్ని పార్లమెంటు స్థానాలకు సిట్టింగులకు టిక్కెట్లు లేవని చెప్పేశాక కొత్త ఇన్‌ఛార్జిలను వేశారు. ఒంగోలుకు ఎవరినీ వేయలేదు. దీంతో వేచిచూడాలనే ఆలోచనలో ఉన్నారు. మాగుంట మాత్రం అధిష్టానం తీరుపై తీవ్ర మనస్థాపంతోనే ఉన్నారు. టిక్కెట్టు నిరాకరించినపుడు పార్టీ సమావేశాలకు మాత్రం ఎందుకనే భావనలో ఉన్నారు. ఇక మంత్రులు గానీ, ఇతర నేతలు గానీ ఎంపీ మాగుంటను వచ్చి కలిసిన పరిస్థితి కూడా లేదు. అధిష్టానం ఆలోచన ప్రకారమే జిల్లా నేతలు కూడా ముందుకు సాగుతున్నారు. మాజీ మంత్రి బాలినేని విషయానికి వస్తే ఆయన కూడా ఇదే వైఖరిలో ఉన్నారు. తన అవసరం పార్టీకి లేదనే భావనలో ఉన్నారు. కనీసం సిఎం జగన్ పిలిచి కూడా మాట్లాడలేదనే అసంతృప్తితో ఉన్నారు. తనతో పాటు ఎంపీ మాగుంటను పిలిచి మర్యాదగా చెబితే గౌరవంగా ఉండేదని భావిస్తున్నారు. ఇది కూడా జరక్కపోవడంతో ఆయన కూడా హైదరాబాద్ వెళ్లారు. ఏం జరుగుతుందో చూద్దామనే ఆలోచనకు ఆయన వచ్చేశారు. కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల సమావేశాల్లో పాల్గొనాలని పిలిచినా రాలేదు. సంతనూతలపాడు నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే టిజెఆర్ సుధాకర్‌బాబుతో పాటు కొందరు బాలినేని అనుచరులు కూడా సమావేశానికి దూరంగా ఉన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గానికి దర్శి ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. కొండపిలో పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ మాదాసి వెంకయ్యతో పాటు ఆయన గ్రూపు కూడా హాజరుకాలేదు.



దుస్తులు పంపిణీ చేస్తున్న పెంచికల రామకృష్ణ

క్రీడాకారులకు ఏకరూప దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండలంలోని నందనవనం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కనిగిరి నియోజకవర్గ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నందనవనం టీం క్రీడాకారులకు కాపు సంఘ ఉపాధ్యక్షులు పెంచికల రామకృష్ణ, కల్లూరి సూర్యం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.



సాంకేతిక అధికారి బాధ్యతలు తీసుకున్న సంగమేశ్వరరెడ్డి

సాంకేతిక ఏవో బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-దర్శి: స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయంలో సాంకేతిక వ్యవసాయాధికారిగా బడే సంగమేశ్వరరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో కొన్నేళ్లపాటు దర్శి వ్యవసాయాధికారిగా పనిచేశారు. ఈ ఉద్యోగానికి తగు న్యాయం చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బంది ఆయనను అభినందించారు.

సమ్మె ప్రభావం..

పోషకాహారానికి చిన్నారులు దూరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడ్డాయి. ఈ కేంద్రాల పరిధిలో గర్భిణులు, బాలింతలు నమోదై ఉన్నారు. వారిలో కొంత మందికి గత నెల సచివాలయ సిబ్బంది టిహెచ్‌ఆర్ పంపిణీ చేశారు. ఈసారి ఇస్తారో, ఇవ్వరో కూడా ఎవరూ సమాచారం ఇవ్వడం లేదు. ఒక్కో కేంద్రంతో 20 నుంచి 25 మంది వరకు చిన్నారులు ఉన్నా వారెవరూ ఇప్పుడు కేంద్రాలకు రావడం లేదు.

యర్రగొండపాలెం ఐసిడిఎస్ పరిధిలో..

యర్రగొండపాలెం, పుల్లచెరువు, త్రిపురాంతకం మండలాల్లో కలిపి 248 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ఈ కేంద్రాల పరిదిలో మూడేళ్లలోపు 7281 మంది, మూడు నుంచి ఆరేళ్ల మధ్య చిన్నారులు 8238 మంది ఉన్నారు.

అందించాల్సినవి..

చిన్నారులకు 25 గుడ్లు, బాలామృతం 2.5 కేజీలు, పాలు 2.5 లీటర్లు, గర్భిణులకు, బాలింతలకు బియ్యం 3 కేజీలు, వంటనూనె అరకేజీ, గుడ్లు 25, పప్పు కేజీ, రాగిపిండి 2 కేజీలు, అటుకులు కేజీ, ఖర్జూరం అర కేజీ, బెల్లం, చిక్కీల అచ్చులు, పాలు 5 లీటర్లు చొప్పున ఇవ్వాలి.

32 రోజులుగా సమ్మె చేస్తున్నా..

అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు 29 రోజులు నుంచి సమ్మె బాట పట్టడంతో లబ్ధిదారులు పోషకాహారం అందక ఇబ్బంది పడుతున్నారు. ఆటపాటలతో పిల్లలు చదువు చెప్పేవారు దూరమయ్యారు. కేంద్రాల



మూతపడిన అంగన్‌వాడీ కేంద్రం

నిర్వహణ బాధ్యతలను సచివాలయ సిబ్బందికి అప్పగించినా వారు పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తించలేకపోతున్నారు. ఈ నెల ఇంత వరకు కేంద్రాలకు పోషకాహరం కిట్లు కూడా రాలేదు. ఫలితంగా లబ్ధిదారులు కేంద్రాలకు రావట్లేదు. జిల్లాలో గత నెల 12 నుంచి అంగన్‌వాడీలు సమ్మె ప్రారంభించారు. తొలి విడతగా గర్భిణులు, బాలింతలకు అందించాల్సిన ఇంటికే రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఆ తరువాత నుంచి పోషకాహారం పంపిణీ సక్రమంగా జరగట్లేదు. అధికారులు సచివాలయ సిబ్బందితో టీహెచ్‌ఎర్ పంపిణీ చేశామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రెండో విడతలో అరకొరగానే అందజేశారు. 29 రోజుల నుంచి కేంద్రాలు వచ్చే చిన్నారులకు పోషకాహారం అందడం లేదు. కొన్ని చోట్ల అందుబాటులో ఉన్న సిబ్బంది వండి పెడుతున్నా తినేందుకు పిల్లలు రావట్లేదు. పిల్లలు ఆటపాటలతో చదువుకు సైతం దూరమవుతున్నారని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. అధికారులు పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగర్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం అందుతోందని చెబుతున్నా కేంద్రాలకు వచ్చేవారు కనిపించడం లేదు. ఇటీవల అంగన్‌వాడీ సిబ్బంది విధుల్లో చేరాలని లేకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఎస్మా ప్రయోగించారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చర్చలు జరుపుతోందని, కేంద్రాలు తెరవాలని చెప్పారు. అయినప్పటికీ అంగన్‌వాడీలు రాజీ పడకుండా సమ్మెను కొనసాగిస్తున్నారు.

పంపిణీ కాగితాలకే పరిమితం

ఈదర అన్నపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్



మేము సమ్మెలో ఉన్నందున కేంద్రాలు మూసివేశాం. లబ్ధిదారులకు పోషకాహారం అందించాలని అధికారులు బలవంతంగా సచివాలయ సిబ్బందితో తాళాలు పగులకొట్టించి. కేంద్రాలను తెరిపించారు. ఇంటికే రేషన్ పంపిణీ చేశామని గొప్పలు చెబుతున్నారు. కానీ జరగలేదు. ఆ పంపిణీ కాగితాలకే పరిమితమైంది. ఎక్కడా పూర్తిస్థాయిలో జరగలేదు. ప్రభుత్వం మా డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తాం.

ప్రమాదకర నిబంధనలపై పోరాడదాం

ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజినల్ జనరల్ సెక్రటరీ పి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రమాదకర క్రిమినల్ చట్ట నిబంధనలపై పోరాడుదామని ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజినల్ ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ రీజియన్ కమిటీ సమావేశం రీజనల్ అధ్యక్షుడు బివి రావు అధ్యక్షతన సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొన్న సమస్యలు వాటికి పరిష్కార మార్గాలను అనేక పోరాటాలు, ఆందోళనలు ద్వారా పరిష్కరించుకోవాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకొచ్చిందని, ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం 1860 చట్టం సెక్షన్ 304ఏ ప్రకారం ఒక వ్యక్తి చనిపోతే కారణం ఏదైనా రెండు సంవత్సరాలు జైలు శిక్ష అందుకు సరిపడిన జరిమానా విధించబడుతుందన్నారు. భారతీయ న్యాయ సంహిత చట్టం 2023 సెక్షన్ 161.ఎ. ప్రకారం ఐదు సంవత్సరాలు జైలు శిక్ష జరిమానా విధించబడుతుందని, కొత్త చట్టం డిసెంబర్ 21న పార్లమెంట్‌లో, 25న రాష్ట్రపతి ఆమోదం పొందిందన్నారు. ఆ చట్ట ప్రకారం పది సంవత్సరాలు జైలు శిక్ష, అందుకు సరిపడిన జరిమానా విధించబడుతుంది. దీంతో డ్రైవర్లు పనికి రాని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దేశవ్యాప్తంగా ప్రమాదాలు, చనిపోవడానికి అసలు కారణాలను పరిశీలించాలని శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. రోడ్డు ప్రమాదాలకు రహదారి నిర్మాణాలు క్రమ పద్ధతిలో లేకపోవడం, ఇతర దేశాల్లో మన కంటే మిన్నగా రోడ్ వ్యవస్థలు ఉన్నాయని, వాటిని దేశంలో ఆచరించకపోవడం,



సమావేశంలో మాట్లాడుతున్న రీజనల్ సెక్రెటరీ శ్రీనివాసరావు

కుడివైపుకి వెళ్లే సందర్భంలో తగిన జాగ్రత్తలు, నిబంధనలు పాటించకపోవడం, ఇద్దరు డ్రైవర్లు లేకపోవడం, విశ్రాంతికి తగిన సౌకర్యాలు కల్పించ లేకపోవటం ప్రమాదాలకు కారణాలని తెలిపారు. ఈ విధానాలను పరిశీలించకుండా చట్టంలో శిక్షలు పెట్టడం ద్వారా యాక్సిడెంట్ తగ్గుతాయనేది వాస్తవం కాదన్నారు. మోటార్ వెహికల్ చట్టం వచ్చిన తర్వాత ప్రమాదాలు తగ్గకపోగా 2022లో యాక్సిడెంట్లు పెరిగిన నివేదికలున్నాయన్నారు. ఈ విధానా లకు వ్యతిరేకంగా ఉద్యోగులు కార్మికులందరూ పోరాటాలు చేయాలని, చట్టాల్లో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. 2019 మోటార్ వాహన చట్ట సవరణ చేయాల్సిన అవసరం ఉందని శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో పోరాటాలను పెంచాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు జివి సుజాత, పీరావలి, సుబ్బారావు, మల్లికార్జున, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు ఐ క్యాంప్ రివ్యూ

ప్రజాశక్తి-కనిగిరి

స్థానిక అమరావతి గ్రౌండ్స్ లో శనివారం ఐ క్యాంప్ రివ్యూ జరుగుతుందని ఉగ్ర క్యాంప్ కార్యాలయం నుంచి వెలువడిన ఒక ప్రకటనలో తెలిపారు. జననీ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తెలిపారు. గత డిసెంబరు 10వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారు ఈ రివ్యూలో పాల్గొనాలన్నారు. కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి కంటి వైద్య పరీక్షలు చేసి కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

వృద్ధులకు అన్నదానం

ప్రజాశక్తి-దర్శి

స్థానిక శిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దర్శికి చెందిన గోపురపు వెంకటేశ్వర్లు వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు ఉపాధ్యాయుడు వరప్రసాద్, భార్య సుభాషిణిలు ఈ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలో రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మార్కాపురం నియోజక వర్గస్థాయి క్రికెట్ పోటీలు రిటైర్డ్ ఎంఈఓ కె యలమందారెడ్డి శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి గ్రౌండ్‌లో లాంఛనంగా ప్రారంభించారు. నాలుగు మండలాలకు చెందిన పలు జట్లు పాల్గొన్నాయి.



రాజన్న ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

పరిచయ కార్యక్రమానికి

నాయకుల డుమ్మా

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గ స్థాయి ఆత్మీయ పరిచయ కార్యక్రమానికి కొందరు ప్రముఖ నాయకులు డుమ్మా కొట్టారు. వారిలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి, కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త, మాజీ పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ఉన్నారు. కొండపి నియోజకవర్గంలో ముఖ్యమైన సమావేశానికి వీరు హాజరుకాలేదు. కొండపి నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న వరికూటి అశోక్‌బాబును వేమూరు నియోజకవర్గ సమన్వయకర్తగా, యర్రగొండపాలెం శాసనసభ్యులు, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను కొండపి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించిన విషయం తెలిసిందే.. పార్టీ అధిష్టానం మేరకు కొండపి నియోజకవర్గంలో ఆత్మీయ పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం నాడు కొండపిలో సీతారామ కళ్యాణ మండపంలో ఆత్మీయ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి బాలినేని, ఎంపీ మాగుంట, పిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, మాజీ మార్కెటింగ్ కమిటీ సభ్యులు బెల్లం సత్యనారాయణ, బాలినేని గ్రూపునకు చెందిన పి.అనురాధ కూడా సమావేవానికి హాజరుకాలేదు. శింగరాయకొండ మండలంలో మాజీ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్, షేక్ లీయాకత్, మాగుంట అనుచరుడు షేక్ నాజీర్, పాసం శ్రీనివాసరావు, ఇలాంటి నాయకులు కూడా డుమ్మా కొట్టారు. టంగుటూరు మండలం సూదలగుంట హరిబాబు బాలినేనికి అత్యంత సన్మిహితుడు. కొండపి మండల మాజి కన్వీనర్ గోగినేని వెంకటేశ్వర్లు, కొండపి మార్కెటింగ్ చైర్మన్ గోగినేని శారద, వీరితో పాటు నియోజకవర్గంలోని ముగ్గురు ప్రముఖులకు సన్నిహితులు అయిన నాయకులు, కార్యకర్తలు సమావేశానికి డుమ్మా కొట్టారు.



వైద్య సేవలందిస్తున్న డాక్టర్ సుందర్‌రావు

'ఆలూరి' ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఒంగోలు

ఆలూరి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో తూర్పుకమ్మపాలెంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు విజయవంతమైంది. ఈ క్యాంపులో ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ సుందర్‌రావు, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, ప్రముఖ జనరల్ మెడిసిన్, సీనియర్ కన్సల్టెంట్ సిహెచ్.వెంకటేశ్వర్లు ఉచితంగా వైద్యసేవలందించారు. ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ పరీక్షలతో పాటుగా పది రోజులకు సరిపడా మందులు అందజేసినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరసింహమూర్తి సాతులూరి తెలిపారు. ఈ క్యాంపులో 212 మంది పేషెంట్లకు సేవలందించామన్నారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏవి.సుందర్‌రావు మాట్లాడుతూ ఈ క్యాంప్‌లో రిఫరల్ అయిన పేషెంట్లకు తమ హాస్పిటల్ లో 50 శాతం డిస్కౌంట్‌తో పాటుగా ల్యాబ్ టెస్టులు చేస్తామని, ఉచిత ఓపిని నెల వరకు చూస్తామని తెలియజేశారు. క్యాంపులో డాక్టర్ సుధాకర్‌రావు, ఆర్‌ఎంపీ అసోసియేషన్ టౌన్ ప్రెసిడెంట్ బాలచంద్రం, జిల్లా సెక్రెటరీ గఫూర్, కేర్ ఇన్సూరెన్స్ రీజనల్ మేనేజర్ గోపికష్ణ, ఆలూరి హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ వెంకట్రావు, అసిస్టెంట్ మేనేజర్లు రామకష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అగ్రహారం ఆలయంలో గంగాళోత్సవం

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని కె అగ్రహారం శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో గంగాళోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వాసవి గ్రానైట్ అధినేత శిద్దా పాండురంగారావు, సుధావళి దంపతులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు శిద్దా లక్ష్మిపద్మావతి, శిద్దా వెంకటసురేష్, శిరీష దంపతులు, శిద్దా వెంకటబాలాజీ, తేజస్వీ దంపతులు, కృష్ణసాయి గ్రానైట్ అధినేత శిద్దా హనుమంతరావు, పుష్పలత దంపతులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గంగాళం, కుంకుమ సమర్పించారు. అన్నదానం చేశారు.

అర్హులకు పథకాలు అందించేందుకు చర్యలు

వికసిత భారత్ ప్రబారి ఆఫీసర్ రాహుల్ మాలిక్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అట్టడుగు ప్రజలకు అందించడానికి చర్యలు తీసుకోవాలని వికసిత భారత్ ప్రబారి ఆఫీసర్ రాహుల్ మాలిక్ అధికారుల ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన మీటింగ్ హాల్లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 రకాల ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలందరికీ అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ఈ నెల 26 తేదీలోగా నూరు శాతం ప్రజలకు లబ్ధి చేకూర్చాలన్నారు. ఈ సందర్భంగా 2024-25 లింకేజ్ క్రెడిట్ ప్లాన్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, గహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ కష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, డిఎస్‌ఓ డిఎం శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వికసిత్ భారత్ ప్రబారి ఆఫీసర్ రాహుల్ మాలిక్ పిలుపునిచ్చారు. శుక్రవారం అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభారీ ఆఫీసర్ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అందుకుని లబ్ధి పొందిన లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో సాంస్కతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీధర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కష్ణ, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, పౌరసరఫరాల శాఖ, డిఎస్‌ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి, ఎంపీడీవో సుభాని తదితరులు పాల్గొన్నారు.



సంకల్పయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ మాలిక్

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తున్నామని, వారి అవసరాలకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాపట్ల జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన గార్డ్ రూములను శుక్రవారం జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పోలీస్ సిబ్బంది సౌకర్యవంతంగా తమ విధులను నిర్వహించడానికి తగిన సదుపాయాలు కల్పించినప్పుడు ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగుతారని పేర్కొన్నారు. గడిచిన సంవత్సర కాలంలో జిల్లా పోలీస్ శాఖ అవసరాలకు అనుగుణంగా ఆర్మెడ్ రిజర్వు కార్యాలయం, ఎమ్.టి కార్యాలయం, సి.సి.ఎస్ పోలీస్ స్టేషన్, డాగ్ కెన్నెల్, వాటర్ ప్లాంట్, క్యాంటిన్ లను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. పోలీస్ క్యాంప్ కార్యాలయంలో గార్డ్ డ్యూటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉంటారన్నారు. విరామ సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి తగిన సదుపాయం లేకపోవడంతో వారు తీవ్రఇబ్బంది పడుతున్నారన్నారు. వారి సమస్యను దష్టిలో ఉంచుకొని తగిన సౌకర్యాలతో గార్డు రూములను నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డిఎస్పీ టి.వెంకటేశులు, బాపట్ల ఏ.ఆర్ డిఎస్పీ ఎం.డి.హెచ్. ప్రేమ్ కుమార్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్. మన్మథరావు, వెల్ఫేర్ ఆర్.ఐ బి.శ్రీకాంత్ నాయక్, హెూంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్, బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



గార్డ్ రూములను ప్రారంభిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్

అసమానతలు తొలగితేనే సమసమాజం

- డాక్టర్ చంద్రశేఖర్
- కెవిపిఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమాజంలో అనేక రుగ్మతలు, అసమానతలు తొలగినప్పుడే సమ సమాజం సాధ్యమవుతుందని వెంకట రమణ నర్సింగ్‌హెూం డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో శుక్రవారం కెవిపిఎస్ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ నేడు సమాజంలో కెవిపిఎస్ వంటి సంస్థలు అంతరాలు తొలగించేందుకు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని, ఇటువంటి సంస్థను మరింతగా ప్రోత్సహించి, ముందుకు తీసుకుని వెళ్లాలన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కాకి కపారావు, ఒంగోలు వన్‌టౌన్ సిఐ ఎం లక్మణ్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న కెవిపిఎస్‌కు అభినందనలు తెలియజేశారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ మాట్లాడుతూ అనేకమంది త్యాగధనుల వారసత్వాన్ని పుణికి పుచ్చుకొని సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి, అంతరాలు రూపుమాపేందుకు కెవిపిఎస్ ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తూనే ఉందన్నారు. రాబోయే రోజుల్లో సామాజిక పోరాటాలను మరింతగా నడిపేందుకు 2024లో ప్రతిన బూనుతామన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణలో కెవిపిఎస్ జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ జాలా అంజయ్య, అధ్యక్షులు జవాజి రాజు, ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, అట్లూరి రాఘవులు, వి మోజేష్, టి. రామారావు, అత్తంటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

నాలుగో కోవిడ్ పాజిటివ్ కేసు నమోదు

ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌లో నిర్ధారణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తెనాలికి చెందిన 51 ఏళ్ల మహిళకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయ్యిందని, ఆర్‌టిపిసిఆర్ టెస్టులో నిర్ధారణ అయినట్లు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్, ఆర్‌ఎంఒ డాక్టర్ బి.తిరుమలరావు తెలిపారు. ఆ మహిళకు 11వ తేదీ పరీక్ష చేయగా, 12న ఫలితం వచ్చిందన్నారు. కోవిడ్‌కు గురైన మహిళ మహారాష్ట్ర ప్రాంతంలో ప్రయాణించి వచ్చినట్టు తెలిపారు. ఆ మహిళ ఇంకొల్లులో తన తల్లి వద్ద హెూమ్ ఐసోలేషన్ లో వుండి చికిత్స పొందుతున్నారన్నారు. పండుగ సీజన్ కావడం వల్ల ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు మాస్క్ లు ధరించాలని, కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు.

బస్సును ఢీ కొట్టిన లారీ

ఆరుగురికి గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆర్టీసీ బస్సును లారీ ఢీ కొనడంతో ఆరుగురు గాయ పడ్డారు. ఈ ఘటన మండల కేంద్రమైన మద్దిపాడులో శుక్రవారం చోటుచేసుకుంది. ఒంగోలు నుండి అద్దంకి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు మద్దిపాడు సర్వీస్ రోడ్లోకి వెళ్ళవలసి ఉండగా ఆర్టీసీ డ్రైవర్ హైవేలోకి వచ్చాడు. హైవే నుండి సర్వీస్ రోడ్లోకి వెళ్లడానికి బస్సు వెనక్కి వస్తుండగా నెంబర్ గల బొగ్గు లోడుతో వెళ్తున్న లారీ ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ఆరుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీకాంత్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రులను108 అంబులెన్స్ లో ఒంగోలు రిమ్స్ హాస్పటల్‌కి తరలించారు. ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేకుండా పోలీసులు క్లియర్ చేశారు.



దెబ్బతిన్న ఆర్టీసీ బస్సు

క్షతగాత్రులకు ఎంపీ పరామర్శ

ఒంగోలు వైపు వెళ్తున్న బాపట్ల ఎంపీ నందిగామ సురేష్ ఘటనా స్థలంలో క్షతగాత్రులను పరామర్శించారు. గాయపడిన వారిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్స్‌తో ఫోన్లో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు

కలికివాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి-శింగరాయకొండ

మండలంలోని కలికివాయి సచివాలయం దగ్గర శుక్రవారం నాడు జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ల బందం ఉదయం నుంచి సాయంత్రం వరకు వచ్చిన రోగులకు పరీక్షలు చేసి.. మందులు పంపిణీ చేశారు. ముందుగా సర్పంచి చిడుపుడి వెంకటరత్నం అధ్యక్షతన సభ నిర్వహించారు. కార్యక్రమానికి మండల పరిషత్ అభివద్ధి అధికారి షేక్ జమీఉల్ల హాజరై.. జగనన్న ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు. సచివాలయంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెట్టి ప్రతి సచివాలయంలో నిర్వహించే విధంగా చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



బాపట్లలో దీక్షలు చేస్తున్న న్యాయవాదులు

న్యాయవాదుల దీక్షకు మద్దతు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

పట్టణంలో గత 3రోజుల నుంచి నిరసన దీక్ష చేస్తున్న న్యాయ వాదులకు వివిధ ప్రజాసంఘాలు మద్దత్తు తెలిపాయి. భూమి హక్కుల చట్టాన్ని సవరించి నూతన చట్టం తయారు చేసిన చట్టం వలన పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని న్యాయవాదులు చెబుతున్నారు. కొత్త చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 3రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. సీపీఎం నాయకులు గంగయ్య మాట్లాడుతూ పేదలకు అన్యాయం చేసేలా ప్రభుత్వం కొత్త చట్టాలు తేవడం దుర్మార్గమని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులతోపాటు సిపిఎం, సిపిఐ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో టిడిపి బిసి నాయకులు టి జయప్రకాష్

వైసిపి పాలనలో బీసీలకు అన్యాయం

ప్రజాశక్తి - బాపట్ల

వైసిపి పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాత జయప్రకాష్ నారాయణ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి బిసి నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీలో బీసీ నేతలకు, ప్రజలకు గౌరవం లేదని అన్నారు. పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల ముందు బానిసలుగా ఉన్నారని ఆరోపించారు. బీసీ యువతకు సరైన విద్యా ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు. అరాచక పాలనను సాగనంపాలని అన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ వ్యవస్థలన్నీ చిన్నా భిన్నం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో తోట నారాయణ, గొలపల శ్రీనివాసరావు, పరిశా రమేష్ గౌడ్, వడ్డమూడి వెంకటేశ్వర్లు, ఉప్పాల కృష్ణ గౌడ్, గుడిపల్లి సాంబశివరావు, కొల్లూరి వెంకటరావు, మురళి, కర్రీ మునేశ్వరరావు, వక్కలుంతల హనుమాజీ, కర్పూరపు మురళి, మరీదు వెంకటేశ్వర్లు, సురగాని శేఖర్ పాల్గొన్నారు.



వైద్యశిబిరం పరిశీలిస్తున్న ఎంపిపి డివి లలితకుమారి

ఆరోగ్య సురక్ష శిబిరం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని కోనేటపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం శుక్రవారం నిర్వహించారు. రోగులకు వివిధ రకాల పరీక్షలు చేశారు. నలుగురు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచ్ మర్రి కోటేశ్వరమ్మ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 300మందికిపైగా రోగులకు వైద్యులు పరీక్షలు చేసినట్లు డాక్టర్ రామలక్ష్మి తెలిపారు. శిబిరాన్ని ఎంపీపీ డివి లలితకుమారి, జడ్పిటిసి టి ఉదయ్ భాస్కర్, మండల ఉపాధ్యక్షులు మల్లెల, తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్, వైసీపీ మండల కన్వీనర్ మర్రి శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు, బాలాజీ పర్యవేక్షించారు.

సంతకాలతో సిఎంకు కనువిప్పు కలగాలి



బాపట్లలో సంతకాలు సేకరిస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - బాపట్ల

అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చేపట్టిన కోటి సంతకాలతో ముఖ్యమంత్రికి కనువిప్పు కలిగాలని అంగన్‌వాడి యూనియన్ ప్రధాన కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ అన్నారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీల 24గంటల రిలే నిరాహార దీక్షలో అమృతలూరు ప్రాజెక్టు అంగన్‌వాడిలు ఉన్నం రమాదేవి, ముత్యాల రమ్య, కె ఇవాంజిలిన్, బి నళిని కూర్చున్నారు. ఈ సందర్భంగా రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ క్రిస్మస్ కైనా జీతం పెంచుతదేమోనని ఆశపడ్డామని అన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంతో రోడ్డుపైనే గడపాల్సి వచ్చిందని తెలిపారు. అంగన్ వాడీలకు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, నూతనపాటి కోటేశ్వరరావు, సామేలు, శరత్, ఆర్య, జెవివి నాయకులు కోట వెంకటరెడ్డి సంఘీభావం తెలిపారు. సమ్మెలో అంగన్‌వాడి యూనియన్ నాయకురాలు శైలశ్రీ, హేమమాలిని, సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.



చెరుకుపల్లిలో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

చెరుకుపల్లి : అంగన్‌వాడీలు తమపై ఎస్మా ప్రయోగాన్ని ఎత్తివేయాలని, షోకాజ్ నోటీసులు ఉపసంహరించు కోవాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు.



మార్టూరులో ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మార్టూరు రూరల్ : జగన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా అంగన్ వాడీల సమస్యలను జటిలం చేస్తుందని సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ రాష్ట్ర నాయకులు షేక్ మహమ్మద్ బాషా పేర్కొన్నారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు ఆయన సంఘీభావం తెలిపారు. ఉద్యమాన్ని నీరు గార్చడానికి ప్రభుత్వం ఎస్మా చట్టం తెరపైకి తెచ్చిందని అన్నారు. దానికి ఎవరు భయపడాల్సిన పని లేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. అంగన్‌వాడీలు చేపట్టిన పోరాటం రాష్ట్ర ఉద్యమాల చరిత్రలోనే రికార్డ్ సృష్టించిందని అన్నారు. తక్షణం అంగన్‌వాడీలను ఎస్మా పరిధి నుండి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, పల్లెపోగు శ్యామల, నాగ పుష్పరాణి, కుసుమ, జ్యోతి, రాజేశ్వరి, శాంతి, అంకమ్మ పాల్గొన్నారు.



కొల్లూరులో దండాలు పెట్టి వేడుకుంటున్న అంగన్‌వాడీలు

కొల్లూరు : తమ హక్కుల సాధన కోసం అంగన్‌వాడీ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె, ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తల బాధలు ఆలకించాలని, తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని దండాలు పెడుతూ ప్రభుత్వాన్ని వేడుకున్నారు. సిఐటియు నాయకులు బి సుబ్బారావు, అంగన్‌వాడీ లీడర్స్ సౌభాగ్య లక్ష్మి, భాగ్యం, నాగరాజకుమారి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.



సంతమాగులూరులో ఉపాధ్యాయుల మద్దతు

సంతమాగులూరు : అంగన్‌వాడీల సమ్మెకు ఉపాధ్యాయ సంఘం వ్యాప్టో నాయకులు ముస్తఫా, శేఖర్ బాబు, రామాంజనేయులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ 32రోజుల సుదీర్ఘంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలను అభినందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి పోకుండా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు దేగల కోటేశ్వరరావు కుటుంబ సభ్యులు అంగన్‌వాడీలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వి కోటేశ్వరరావు, అంగన్‌వాడి యూనియన్ నాయకులు మస్తాన్ బి, శ్రీదేవి, మల్లేశ్వరి, ఎస్తేరా రాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ పాల్గొన్నారు.



రేపల్లెలో ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేసిన అంగన్‌వాడీలు

రేపల్లె : అంగన్‌వాడి సమ్మె శిబిరంలో ముగ్గులపోటీ నిర్వహించి నిరసన తెలిపారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె ఝాన్సీ రాష్ట్ర ప్రభుత్వం పండగ సందర్భంగా ఈరోజు చర్చల్లో అంగన్‌వాడీ సమస్యల పరిష్కారం చేయాలని అన్నారు. సంక్రాంతి పండుగకి ముగ్గులు ప్రాధాన్యత నేపథ్యంలో సమ్మె శిబిరంలో ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో మహిళలు ఇంటి వద్ద సంక్రాంతి జరుపు కుంటుంటే అంగన్‌వాడి మహిళలు రోడ్డునా పడ్డారని అన్నారు. సమ్మె శిబిరంలో మహిళలు విన్నూతంగా తమ సమస్యలపై ముగ్గులు వేసి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి పరిష్కారం చేయాలని కోరారు. అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎన్ కృష్ణకుమారి, వై మేరీమణి, డి జ్యోతి, నిర్మల జ్యోతి, బేబీరాణి, శివలక్ష్మి, రజిని, ప్రజ సంఘాలు నుంచి కెవి లక్ష్మణరావు పాల్గొన్నారు.



కారంచేడులో అంగన్ వాడీ కార్యకర్తల దర్నా

కారంచేడు : అంగన్‌వాడి కార్యకర్తలు చేస్తున్న ఉద్యమంపై ప్రభుత్వ నిర్బంధం, ఎస్మా ప్రయోగించడం పిరికి చర్యని సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య అన్నారు. నిర్బంధం, బెదిరింపు చర్యల ద్వారా చట్టబద్ధ హక్కుల కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలను అణచి బలవంతంగా సమ్మె నుంచి విడదీసే చర్యలు ఫలించవని అన్నారు. సమస్యల పరిష్కారం అయ్యే వరకు సమ్మెను విరమించేది లేదని అన్నారు. అంగన్‌వాడీలపై ఎస్మాని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగిన ఆందోళనలో అంగన్‌వాడి నాయకులు అనిత, శ్రీలక్ష్మి, క్రీస్తు రాజ్యం, కళ్యాణి, హఫీజ, శివలీల, ఆదిలక్ష్మి, రాధా పాల్గొన్నారు.



చీరాలలో ప్రార్థనలు చేస్తున్న అంగన్‌వాడీలు

చీరాల : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మనసుమారాలని, తమ సమస్యలు పరిష్కరించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం వసంతరావు మాట్లాడుతూ అంగన్‌వాడి కార్యకర్తల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నెల రోజులపైబడి నిరసన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవటం బాధాకరం అన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వంటి సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల అద్దెలు చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రమీల, జె సుజీవన, శిరీష, భూలక్ష్మి, బుల్లెమ్మాయి పాల్గొన్నారు.

ప్రజావైద్యులు మల్లిఖార్జునరావు చిరస్మరణీయులు

ప్రజాశక్తి - బాపట్ల

కమ్యూనిస్టు ఉద్యమాలకు ఊపిరి పోసిన ప్రజా వైద్యులు, దివంగత దొప్పలపూడి మల్లిఖార్జునరావు చిరస్మరణీయులని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. పట్టణంలోని విజయలక్ష్మి పురంలో మల్లిఖార్జునరావు 5వ వర్ధంతి, సంస్మరణ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో ప్రజా ఉద్యమాలతో పాటు పేద వైద్యునిగా పేరుగాంచిన మల్లికార్జునరావు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. సిపిఎం చేపట్టిన అనేక ఉద్యమాలకు ఆయన ఎంతో ఊతమిచ్చారని అన్నారు. ఒక రూపాయి ఫీజుతో ప్రజలకు



మల్లిఖార్జునరావుకు నివాళి అర్పిస్తున్న సిహెచ్ గంగయ్య

వైద్య సేవలు అందించిన మల్లిఖార్జునరావు స్థానం పదిలమన్నారు. మల్లిఖార్జున రావు సేవలను గుర్తు చేసుకున్నారు. పేదలకు సేవలందించడంలో ఆయన ఈ తరం డాక్టర్లకు ఆదర్శమని అన్నారు. అలాంటి వైద్యుల స్ఫూర్తితో వైద్యంను పేదలకు చేరువ చేయాలని కోరారు. పేదల వైద్యునిగా పేరు పొందిన ఆయనను గుర్తు చేసే కోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా మల్లిఖార్జునరావు విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లికార్జునరావు కుమారుడు రామ్మోహనరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిపిఎం పట్టణ కార్యదర్శి తిరుమలరెడ్డి, కెవిపిఎస్ నాయకులు కృష్ణ మోహన్, ఐద్వా జిల్లా నాయకురాలు సుభాషిణి, జెవివి నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి, వై భాస్కరరావు, కె నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు సంతకాల సేకరణతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు మాట్లాడుతూ ఎస్మా చట్టం పేరుతో అంగన్‌వాడీలను బెదిరించలేరని తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ వారి పోరాటం ఆగదన్నారు. ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య, రామ సుబ్బులు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర, జెవివి నాయకుడు జి. శ్రీనివాసులు, ఐద్వా నాయకులు ఎస్‌కె.బషీరా, శాంత కుమారి, ప్రసన్న, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం : సమ్మెలోభాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తొలుత పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ప్రదర్శన చేపట్టారు. గాంధీ పార్కువద్ద కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి.రూబెన్. జె.నాగరాజు, ఎఐటియుసి నాయకులు అందె నాసరయ్య, షేక్ ఖాశిం, దుప్పట్ల కాశయ్య, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



దర్శిలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకుడు జివి. కొండారెడ్డి

గిద్దలూరు రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డికెఎం రఫి మద్దతు తెలిపి మాట్లాడారు. అనంతరం సంతకాల సేకరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు స్వర్ణ, మున్నా, విజయలక్ష్మి, వరలక్ష్మి, సిఐటియు నాయకులు టి.ఆవులయ్య, సింగరయ్య, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

దర్శి : సమ్మెలో ఉన్న అంగన్‌వాడీలను సిడిపిఒ బెరింపులకు గురిచేయడం సరికాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి. కొండారెడ్డి తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు కొండారెడ్డి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతమ్మ, నాగమణి, బాలమ్మ, సుజాత, సరోజ, ప్రశాంతి, విశ్వవాణి, దేవిబాయి, శివకుమారి, వెంకటరమణ, యశోద, లక్ష్మీ, రమ్య, సిఐటియు నాయకులు తాండవ రంగారావు, ఈమని నాగేశ్వరరావు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకురాలు మల్లేశ్వరి, పి సుభాషిణి, నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజ కుమారి, సుబ్బులు పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ సమ్మెలోఉన్న తమ ఇంటి తలుపులకు బెదిరింపులతో కూడిన షోకాజ్ నోటీసులు అంటించడం సరైన పద్ధతి కాదన్నారు. అంగన్‌వాడీల సమ్మెకు కౌలురైతు సంఘం జిల్లాసహయ కార్యదర్శి టి.శ్రీకాంత్, సిఐటియు నాయకుడు జి.బసవపున్నయ్య, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు జె.జయంతిబాబు, వివిధ ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు వెంకటసుబ్బమ్మ, దూర్గా భవాని, రమ,అరుణ పాల్గొన్నారు.

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. దీక్షా శిబిరం వద్ద ముగ్గులు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు, నాయకులు ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు జయప్రద ధనలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

సిఎస్‌పురం రూరల్ : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి బక్క జేసురత్నం డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మె మద్దతు తెలుపుతూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు ఉప్పల పాడు సర్పంచి ఎంబడి ప్రవీణ్‌కుమార్, సచివాలయం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌కు అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

కంభం రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహ రావు మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డీకే.రఫీ, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తాటిశెట్టి ప్రసాద్ బేస్తవారిపేట మండల అధ్యక్షుడు ముంతల మధు సూదన్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి దమ్ము తిరుపాలు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.




మద్దిపాడులో సంతకాలు సేకరిస్తున్న అంగన్‌వాడీలు

వెలింగడ్ల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. జీవో నెంబర్-2, ఎస్మా చట్టం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జగనన్నకు చెబుదాం, కోటి సంతకాలు విన్నపం కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు. దీక్షా సమయంలో హెల్పర్ జీవమణి అకస్మాత్తుగా స్పృహ తప్పి పడిపోవటంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఈ కార్యక్రమంలో రెడం తిరుపతమ్మ, గొర్రెముచ్చు సలోమి, తాతపూడి ప్రమీల, దొడ్డ హైమావతి, బిజ్జమ్ జయమ్మ, మాదిరెడ్డి అరుణ, చిలకల వెంకట నారాయణమ్మ, రాయల రమాదేవి, మల్లేశ్వరి, ముంగార కుమారి, శెట్టి సునీత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



గిద్దలూరులో సంతకాలు సేకరిస్తున్న అంగన్‌వాడీలు

పొదిలి : అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పిఎంపి అండ్ ఆర్‌ఎంపి అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ ఇమాంసా డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని జగనన్నకు చెబుదాం-కోటి సంతకాల సేకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు అబ్దుల్ హై మాట్లాడుతూ కుటుంబం జీవించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనం కోసం అంగవాడీలు సమ్మె చేస్తుంటే ముఖ్యమంత్రి మొండివైఖరితో సమస్య జఠిలమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కొనకనమిట్ల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాసర్ అహ్మద్, కామేశ్వరావు, పొదిలి మండల యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పొదిలి ప్రాజెక్టు అధ్యక్షురాలు శోభారాణి, నాయకులు శారద, లక్ష్మీదేవి, వెంకటమ్మ, షమీమ్, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



విజయసాయిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

ఎంపీ విజయసాయిరెడ్డికి వినతి

కొండపి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు, వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి అంగన్‌వాడీలు, నాయకులు వినతి పత్రం అందచేశారు. కొండపిలోని సీతారామకల్యాణ మండపంలో ఆత్మీయ పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయసాయిరెడ్డిని అంగన్‌వాడీలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు జి.వందనం, వ్యవసాయ సంఘం నాయకుడు కెజి. మస్తాన్ పాల్గొన్నారు.



కనిగిరిలో సంతకాలు సేకరిస్తున్న అంగన్‌వాడీలు



మార్కాపురంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



టిడిపిలో చేరిన వారిలో ఎరిక్షన్ బాబు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణానికి చెందిన యక్కలి మంత్రయ్య, కుమారులు వెంకట నారాయణ, సత్యనారాయణ, మణికంఠలు శుక్రవారం టిడిపిలో చేరారు. టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛాగూడూరి ఎరిక్షన్ బాబు వారికి కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోళ్ళ వెంకట సుబ్బారావు, కొత్తమాసు సుబ్రహ్మణ్యం, పెరుమళ్ళ మల్లికార్జున, అనుమాలశెట్టి సుబ్బారావు, చిట్యాల వెంగల్ రెడ్డి, పమిడిమర్రి కిషోర్, యక్కలి తిమ్మయ్య, తోట మహేష్ నాయుడు, కామేపల్లి వెంకటేశ్వర్లు, మూడో వార్డు నెంబర్ చేదురి కిషోర్, మల్లిపెద్ది రామకష్ణ, కిషోర్ సింగ్, అజారుద్దీన్ పాల్గొన్నారు.

గిద్దలూరు : రాచర్ల మండలం జేపి చెరువు గ్రామ ఎంపిటిసి జెట్టి వెంకటేశ్వర్లు, విద్యాకమిటీ చైర్మన్ బూరుగుల ఖాసీంవలి, సచివాలయ కన్వీనర్ సిద్ధం నరసింహులు, వార్డు మెంబర్ షేక్ బాషా, కన్నెసాని గోపాల్, పుట్టా గురుమూర్తి వారి అనుచరులు శుక్రవారం వైసిపిలో చేరారు. అశోక్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు కటికే యోగానంద్, జేపి చెరువు టిడిపి నాయకులు షేక్ మహమ్మద్ ఖాసీం, బొల్లవరం ఆదినారాయణ, వేల్పుల రాజేశ్వరరావు, షేక్ సుభాని తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కమిషనర్

సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం : మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డిని మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలపై కమిషనర్‌తో చర్చించారు. సమస్యలను తక్షణమే పరిష్కరించేలా పని చేయాలని కోరారు. ఎమ్మెల్యే నాగార్జునరెడ్డిని కలిసిన వారిలో మున్సిపల్ డిఇ షేక్ సుభానీ, మున్సిపల్ ఆర్ఐ నాయక్, తొమ్మిదో వార్డు కౌన్సిలర్ మొఘల్ సీరాజ్‌తుల్లాబేగ్, వైసిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు తడికమళ్ల బాలసుబ్బారావు, వైసిపి ప్రచార కమిటీ పట్టణ అధ్యక్షులు మయూర్ ఖాశిం ఉన్నారు.

నేటి నుంచి వాలీబాల్ పోటీలు

నాగులుప్పలపాడు : నాగులుప్పటపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామ మాజీ సర్పంచి మాదాసు కృష్ణమూర్తి జన్మదినం మరియు సంక్రాంతి పండుగ సందర్భంగా మాదాసు కష్ణమూర్తి మెమోరియల్ శనివారం నుంచి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, వైసిపి గ్రామ అధ్యక్షుడు మాదాసు రాంబాబు తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విజేతలకు మొదటి బహుమతిగా 10,116,రెండవ బహుమతి రూ.7, 116, డేఓ బహుమతిగా రూ. 5116, నాల్గవ బహుమతిగా రూ.3,116 అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి పెశ్రీను, సొసైటీ చైర్మన్ శ్రీనివాసప్రసాదు, ఎంపిటిసి వెంకట్రావు, వెంకట సురేష్‌బాబు పాల్గొన్నారు.

పాలేటి వ్యూహం ఏంటి.?

◆ రానున్న ఎన్నికల్లో పోటీకి సన్నాహాలు ◆ మారుతున్న పరిణామాలపై సమాలోచనలు ◆ 17న అనుచర వర్గంతో రాజకీయ సభకు ఏర్పాట్లు

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు రోజురోజుకి మారిపోతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు తన వ్యూహాన్ని మార్చుకుంటున్నారు. నిత్యం ప్రజలకు దగ్గర అయ్యే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అనేక కార్యక్రమాలతో ప్రజలను తన వైపు ఆకర్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలేటి వ్యూహం ఏంటనే ఆలోచనతో సందిగ్ధంలో ఉన్నారు. ఈనెల 22న అధికార వైసిపి సామాజిక సాధికార యాత్ర పేరుతో క్యాడర్‌ను ఎన్నికలకు సిద్ధం చేసే పనిలో పడింది. ప్రతిపక్ష టిడిపి 'రా... కదిలి రా...' నినాదంతో ఈనెల 29న బాపట్ల పార్లమెంటు స్థాయి సభ చీరాలలోనే ఏర్పాటు చేస్తుంది. రెండు ప్రధాన పార్టీల కార్యాచరణ మొదలైంది. దీంతో గత 20ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉంటూ క్రియాశీల రాజకీయాలు చేస్తున్న డాక్టర్ పాలేటి ఈ సారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మారుతున్న రాజకీయ పరిణామాలపై తన అనుచరులతో సమాలోచనలు చేస్తున్నారు. ఈపాటికే తాను పోటీలో ఉంటున్నట్లు ప్రకటించారు. అయితే తాను ఏ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉండబోతున్నారనేది స్పష్టత లేదు. తన రాజకీయ



మాజీ మంత్రి డాక్టర్ పాలేటి

ప్రయాణంలో మొదటి నుండి ప్రశ్నించే ధోరణితో నడిచిన ఆయన అవకాశాలను కోల్పోయారు. గత మూడు దఫాలుగా పోటీకి దూరంగా ఉన్నారు. తాను తొలి సారి ఎన్నికల్లో పోటీ చేసినప్పటి పరిస్థితుల కు ప్రస్తుత పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ఎన్నికల్లో ఒకప్పుడు సామాజిక పొందిక ప్రధానమైదైతే ఇప్పుడు ఆర్థిక వనరులే ఎన్నికలకు ప్రధాన అంశంగా మారిపోయింది. ప్రభుత్వాలను సైతం మెడలు వంచగలిగే చైతన్య వంతమైన దళిత సామాజికవర్గం నియోజకవర్గ రాజకీయాల్లో బలహీనపడటంతో వెనుక బడిన వర్గాల నుండి మాట్లాడే వాళ్లకు ఆధారం లేకుండా పోయినట్లైంది. వెనుక బడిన వర్గాల నుండి పోటీలోకి వచ్చే సాహసం కూడా చేయలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. గడిచిన నాలుగు దఫాలుగా నియోజకవర్గ రాజకీయాలు ఉన్నత వర్గాల చేతుల్లోకి వెళ్లాయి. ఎన్నికల్లో పెరిగిన డబ్బు ప్రభావానికి తోడు సామాజిక పెత్తనం బలహీనవర్గాలకు అవకాశాలను దూరం చేసిందనే విమర్శ ఉంది. తాము న్నామని బయటికి వచ్చే పరిస్థితులు లేకుండా పోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో నియోజకవర్గ రాజకీయాలు మళ్లీ బలహీనవర్గాల చేతికి రావాలి. అందుకు తగ్గట్లుగా వ్యవహరించాలి. ప్రశ్నించే వాళ్లకు ఊతం ఇవ్వాలి. అందుకే తన రాజకీయ ప్రయాణంలో దళితులకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తను అనుచరు లతో ఆలోచనలు చేశారు. అంతే కాకుండా ఆచరణలోనూ వాళ్లనే ముందు పీఠిన నిలిపుతున్నారు. తాను శాసన సభ్యునిగా ఉన్న రోజుల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి డేటా జోసఫ్‌ను నామినేట్ చేశారు. అప్పటి నుండి ఆ పదవిని దళితులకు ఇచ్చే సాంప్రదాయానికి పునాది వేశారు. ఇప్పుడు అలాంటి తరహాలో మరో ప్రయ త్నానికి సిద్ధమయ్యారు. ఎన్నికలు సమీపించే కొద్ది అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు వేగంగా పావులు కదుపుతున్నాయి. ఈ తరుణంలో తన రాజకీయ భవితవ్యం పై స్పష్టత ఇచ్చేందుకు తన అనుచరులతో చేస్తున్న సమాలోచనలు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేదానిపై ఆసక్తి నెలకొన్నది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారైతే మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



ఆన్‌లైన్‌లో సదస్సు నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యం

జాతీయ యువజన దినోత్సవం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష, రసాయన శాస్త్ర విభాగాలు సంయుక్తంగా జాతీయ యువజన దినోత్సవం, వివేకానంద జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర కానుకగా విద్యార్థులకు ప్రయోజనకరంగా జాతీయ స్థాయిలో విద్యార్థుల కొరకు రెండు రోజులు ప్రేరణ జాతీయ సదస్సు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 500కుపైగా విద్యార్థులు ఆన్లైన్లో రిజిస్టర్ అయ్యారు. మొదటి రోజున ముగ్గురు వక్తలు విద్యార్థులకు ఉపయోగపడే మానవ విలువలు, వాచక సామర్థ్యంను పెంపొందించు కొనుటకు, ఉద్యోగ సాధన నైపుణ్యాలపై ఆన్లైన్ వేదికగా ప్రసంగించారని కళాశాల ప్రిన్సిపాల్ బి మోహనరావు తెలిపారు. 2వ రోజు వివేకానంద జీవిత స్ఫూర్తిపై ప్రసంగించారు. 25మంది విద్యార్థులు పరిశోధనా ప్రతులను న్యాయ నిర్ణేతలు ఆన్లైన్ ద్వారా ప్రసంగించారు. దానిలో ఉత్తమంగానున్న మొదటి మూడు ప్రసంగాలను నగదు రూపంలో, ధ్రువీకరణ ప్రశంసా పత్రాలను విద్యార్థులకు అందించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ వి మోహనరావు అధ్యక్షత వహించారు. సమన్వయకర్త డాక్టర్ ఈ ప్రభుదాస్ ప్రోత్సాహం అదించారు. కార్యక్రమంలో రాజశేఖర్, పివి హేమలత, డాక్టర్ షేక్ మస్తాన్వలి, విబివి రామకృష్ణ, ఇ షర్మిల పాల్గొన్నారు.



సమావేశంలో విజిలెన్స్ డిప్యూటి డైరెక్టర్ మల్లిఖార్జునరావు

విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని అన్ని గ్రామాల్లో విద్యుత్తు విజిలెన్స్ అధికారుల బృందాలు శుక్రవారం తనిఖీలు చేశారు. గుంటూరు విజిలెన్స్ డిప్యూటీ డైరెక్టర్ పివి మల్లికార్జునరావు ఆధ్వర్యంలో జరిగిన తనిఖీలలో 5588 సర్వీసులను 70బృందాలుగా విడిపోయి తనిఖీ చేశారు. వీటిలో 148 విద్యుత్తు మీటర్లు అధిక లోడుతో వినియోగిస్తున్నట్లు గుర్తించారు. దీనికి గాను రూ.6.20లక్షల అపరాధ రుసుం విధించినట్లు రేపల్లె ఎడిఎ నెమలకంటి భాస్కరరావు తెలిపారు. విద్యుత్తు చౌర్యం సామాజిక నేరమని అన్నారు. విద్యుత్తు తనిఖీల్లో బయటపడితే అట్టి వాటిపై అపరాధ రుసుం విధించడమే కాక చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు విజిలెన్స్ అధికారి మల్లికార్జునరావు తెలిపారు. పరిమితికి లోబడే విద్యుత్ వినియోగించుకోవాలని అన్నారు.

నేడు ఎమ్మెల్యే గొట్టిపాటి సమీక్ష

ప్రజాశక్తి - అద్దంకి

ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ జొంతాళిలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం నాడు బల్లికురవ మండలం బల్లికురవ, కొండాయపాలెం, అద్దంకి మండలం తిమ్మాయపాలెం, కొరిశపాడు మండలం అనమనమూరు గ్రామాల టిడిపి నేతలు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఎఈ పెరవలి ఏడుకొండలు తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

విద్యావేత్త ప్రసాద్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - నగరం

శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్ విగ్రహ ఆవిష్కరణ కళాశాల్లో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం ఎంపి నామ నాగేశ్వరరావు, ఎస్ఆర్‌కె సతీమణి నళిని ప్రసాద్ విగ్రహావిష్కరణ చేశారు. సభకు కళాశాల కరస్పాండెంట్ వల్లబనేని బుచ్చయ్య చౌదరి మాట్లాడారు. కళాశాల స్థాపన నుండి రాజేశ్వరి రామకృష్ణన్ నేతృత్వంలోని బృందం చేసిన కృషి ఫలితంగా కళాశాల ఉన్నతంగా నిలిచిందని అన్నారు. ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ సేవా దృక్పథంతో ఏర్పాటు చేసిన ఘనమైన చరిత్రగల కళాశాల రానున్న కాలంలో మరింత ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల పాలకవర్గ జీవితకాల ఉపాధ్యక్షులు నామా నందిత ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఆర్‌కె ప్రసాద్ నేతృత్వంలో కళాశాలకు స్వయం ప్రతిపత్తి హెూదా రావడం నాక్‌లో ఉత్తమగ్రేడ్‌ను సాధించడంతోపాటు అధ్యాపకులను పరిశోధన వైపు దృష్టి సారించేలా ప్రోత్సహించారని తెలిపారు. కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు నామా పృథ్వితేజ, కోయంబత్తూర్



ఎస్ఆర్‌కె ప్రసాద్ విగ్రహావిష్కరణ చేస్తున్న ఎంపి నామ

ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కోఆర్డినేటర్ దివ్య మోహనరాజీవ్ మాట్లాడుతూ ప్రాంతీయ భాషల్లో మాట్లాడే నైపుణ్యం గల విద్యార్థులు ఇంగ్లీషు నేర్చుకోవడం చాలా సులభమని అన్నారు. ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్య శిక్షణకు సహకరిస్తామని తెలిపారు. కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షులు నర్రా కృష్ణ ప్రసాద్, బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, పరిటాలలోని ఎంవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల అధినేత శ్రీనివాసబాబు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, కళాశాల ఎఒ సుధాకరరావు, పీజీ డైరెక్టర్ సురేంద్రబాబు పాల్గొన్నారు.



జడ్జిలను సన్మానిస్తున్న బార్ అసోసియేషన్ లాయర్లు

న్యాయమూర్తులకు సన్మానం

ప్రజాశక్తి - చీరాల

నూతనంగా ఉద్యోగ బాధ్యత చేపట్టిన ఇద్దరు న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక కోర్టు ఆవరణంలో జరిగిన కార్యక్రమానికి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహానా హాజరైయ్యారు. పాలకొల్లు జూనియర్ సీవిల్ జడ్జిగా పి లక్ష్మి లావణ్య, తిరువూరు జూనియర్ సీనివల్ జడ్జిలుగా నియమితులైన ఎ సింధురను బార్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. నూతన న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రసిడెంట్ గౌరవ రమేష్, వైస్ ప్రసిడెంట్ విజయలక్ష్మి, ట్రెజరరీ రామ కోటేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు టిజె సాయిబాబు, ఎంవి చలపతిరావు, రావుల రమేష్, ఎ సత్యనారాయణ, మణి, నాగసైన, ఎ కొండమ్మ, ఆర్ వెంకటేస్వారెడ్డి పాల్గొన్నారు.

పరిచయ వేదికకు ముస్తాబైన క్రిస్టియన్ భవన్

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్ల పార్లమెంటు స్థానం నుండి టిడిపి ద్వారా ప్రజాసేవ చేసేందుకు రాజకీయ ప్రవేశం చేస్తున్న దగ్గుమళ్ళ ప్రసాదరావు పరిచయ వేదికకు స్థానిక క్రిస్టియన్ భవన్ ముస్తాబు చేశారు. బాపట్ల, చీరాల, రేపల్లె, వేమూరు, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ప్రజా పరిచయ వేదికకు హాజరయ్యే అతిధులు, నాయకులు, కార్యకర్తల కోసం క్రిస్టియన్ భవన్‌ను సుందరంగా తీర్చిదిద్దినట్లు టిడిపి బాపట్ల పార్లమెంటు ఎస్సీ సెల్ నాయకులు దేవతోటి సుందరయ్య తెలిపారు. సమావేశంలో రాధేయ్ కన్ స్ట్రక్షన్



విలేకర్ల సమావేశంలో దేవతోటి సుందరయ్య

అధినేత దగ్గుమళ్ళ రాధేయ్, విశ్రాంత సీఈఒ జంగం రాజశేఖర్, టిడిపి నాయకులు పల్లం జీవన్ పాల్గొన్నారు.



మందులు పంపిణీ చేస్తున్న డాక్టర్ జి రాజ్‌కుమార్

అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చీరాల

సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జి రాజ్ కుమార్ అన్నారు. లతా హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని సిపాయిపేటలో శుక్రవారం ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. శిభిరంలో డాక్టర్ జి రాజ్ కుమార్, డాక్టర్ బి తులసిరామ్ వైద్య పరీక్షలు చేశారు. వాతావరణ పరిస్థితుల రిత్యా వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చిన్నపిల్లల ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహించకుండా వైద్యులను సంప్రదించాలని అన్నారు. వైద్య శిబిరంలో 150మందికిపైగా హాజరుకాగా అవసరమైన వారికి వైద్య పరీక్షలు ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

రోడ్డును పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - ఇంకొల్లు

ఆర్ అండ్ బి రహదారైన పావులూరు రోడ్డులో రోటరీ వాటర్ ప్లాంట్ ఎదురుగా నివాసం ఉంటున్న గృహస్థుల మురుగునీరు గత రెండేళ్లుగా రోడ్డుపైకి వదిలేస్తున్నారు. వాహనదారులకు, పాదచారులు, నిత్యం వాటర్ ప్లాంటుకు మంచినీరు కోసం వచ్చే ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారింది. నిత్యం రోడ్డుపై మురుగు నీళ్లు నిల్వ ఉండటంతో వాహనాలు తిరిగి రోడ్డు గుంటలు పడుతుంది. గ్రామస్తులు సమస్యను పంచాయితీ దృష్టికి, ఆర్అండ్‌బి అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ నేటికీ పరిష్కారం కాలేదు. అధికారులకు చెప్పినప్పటికీ ఉపయోగం లేదని అంటున్నారు. తాత్కా కలికంగా తూములు వేసినప్పటికీ ఫలితం లేదు. రోడ్డు పక్కన గుంటలు తీసినప్పటికీ మురుగునీటితో ఆ గుంటలు నిండి మళ్లీ రోడ్డుపైకే వస్తున్నాయి. సమస్య తీవ్రంగా ఉండటంతో పంచాయితీ రాజ్ డిఇ నరసింహారావు, పంచాయితీ సెక్రటరీ నాగయ్య రోడ్డును పరిశీలించారు. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



నాటికల పోటీలు ప్రారంభిస్తున్న మల్లాది శివన్నారాయణ

ఆకట్టుకున్న నాటికలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరం గ్రామంలో శుక్రవారం రాత్రి ఎన్‌టిఆర్ కళాపరిషత్ రెండు తెలుగు రాష్ట్రాల ద్వితీయ పరిషత్ నాటికల పోటీలు జరిగాయి. 2వ రోజు పోటీలను దర్శకులు మల్లాది శివన్నారాయణ ప్రారంభించారు. పోటీలకు గుంటూరుకు చెందిన సుమ పమిడిఘంటం, ఒంగోలుకు చెందిన పి పాండురంగారావు, విజయవాడకు చెందిన మల్లిపెద్ది సుమన్ మల్లిపెద్ది న్యాయ నిర్ణేతలుగా వ్యవహారించారు. పోటీల్లో కన్నీటి కథ, రైతే రాజు, జరుగుతున్న కథలను ప్రదర్శించారు. సూరవరపుపల్లి కోయ కోల్డ్ స్టోరేజి యాజమాన్యం రూ.20వేలు, ఎన్‌టిఆర్ కళాపరిషత్ రూ.40వేలు ప్రదర్శన పారితోషకం అందజేశారు. కార్యక్రమంలో అంబటి మురళీ కృష్ణ, పరిషత్ అధ్యక్షుడు గుదే పాండు రంగారావు, ఎం శ్రీను, ఆర్ శ్రీను పాల్గొన్నారు.

ఆనందబాబు పరామర్శ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెదలంక గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మల్లంపల్లి వీరాభిమన్యుడు తండ్రి సాంబశివరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు శుక్రవారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసాని ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వేములపల్లి జగన్నాధరావు, రత్నప్రసాద్, ధనుంజయరావు ఉన్నారు.

పండగ పూట కూడా అవస్థలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పంచాయతీలో పారిశుధ్య కార్మికులకు వేతనాలు కరువయ్యాయి. చెత్తా చెదారంతోపాటు మురుగు కాలువలో పనిచేసే వీరికి నిబంధనల ప్రకారం ప్రతి నెల వేతనంతో పాటు సబ్బులు, సరుకులు, కొబ్బరినూనె వంటి వస్తువులు అందించాల్సి ఉంది. కానీ భట్టిప్రోలు మేజర్ పంచాయతీలో పనిచేసే 30మంది కార్మికులకు గత మూడేళ్లుగా ఒక్క అలవెన్స్ కూడా ఇవ్వడంలేదు. కార్మికులకు మూడేళ్ల క్రితం అందజేసిన యూనిఫామ్ చిరిగిపోయింది. యూనిఫాంతో పాటు ఆనాడు అందించిన కొబ్బరినూనె, సబ్బులు, సరుకులు, ఇతర వస్తువులు మినహా ఇప్పటివరకు ఏదీ అందించిన దాఖలాలు లేకపోవడంతో కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాలువల్లో పనిచేసి ఇంటికి వెళ్లి భోజనం చేయాలంటే చేతులు దుర్వాసనతో అసహ్యంగా ఉంటుందని వాపోతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మికులకు కచ్చితంగా అందించాల్సి ఉందని అన్నారు. పండుగ నాటికి అందించేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

ఎమర్జెన్సీ పాలనకు నిదర్శనం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

అంగన్‌వాడీలపై "ఎస్మా" ప్రయోగించడం ఫ్యూడలిస్ట్ జగన్ పాలనకు నిదర్శనమని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు ధ్వజమెత్తారు. నక్సలైట్లతో చర్చలు జరిపిన రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో జగన్ అంగన్‌వాడీల సమస్యలపై వారి నాయుకులతో చర్చలు జరపాలన్నారు. అంగన్వాడీ ఆయాలు, టీచర్లలో అత్యధికులు ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు ఉన్నారన్న విషయం తెలిసే "ఎస్మా" చట్టం ప్రయోగించారన్నారు. సమ్మె చేసుకున్న తమకేమి కాదని ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణారెడ్డి అంగన్వాడీలను బెదిరించడం సరికాదన్నారు. సమావేశంలో దళిత నాయకులు దారా అంజయ్య, కాకుమాను రవి, తానికొండ ఆనంద్ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కాపు సోదరులు

ప్రజాశక్తి - గిద్దలూరు

పట్టణంలోని ఎల్‌ఐసి ఆఫీస్ సమీపంలో నివాసం ఉంటున్న కాపు నాయకులు అబ్బు ఓబయ్య 50కుటుంబాల మహిళలతో కలిసి శుక్రవారం వైసిపిని వీడి టిడిపిలో చేరారు. అశోక్ రెడ్డి వారికీ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

తిరుపతి, హైదరాబాద్ జట్ల విజయం

ప్రజాశక్తి - మెదరమెట్ల



టాస్ వేస్తున్న నిర్వాహకులు

మండలంలోని రావినూతల గ్రామంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న శ్రీ భ్రమరా సంక్రాంతి క్రికెట్ కప్ టోర్నమెంట్లో గురువారం థండర్ బోర్ట్స్ తిరుపతి, ప్రసాద్ స్పోర్ట్స్ హైదరాబాద్ జట్లు విజయం సాధించాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో థండర్ బోల్ట్స్ తిరుపతి, మెగా వారియర్ విజయవాడ జట్లు తెలపడ్డాయి. తిరుపతి జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదటిగా బ్యాటింగ్ చేసిన మెగా వారియర్ విజయవాడ జట్టు 18.2 ఓవర్లలో కేవలం103 పరుగులను మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. తిరుపతి జట్టులో బౌలర్ ప్రకాష్‌రెడ్డి 4ఓవర్లు బౌలింగ్ చేసి 11పరుగుల మాత్రమే ఇచ్చి ముఖ్యమైన 4వికెట్లను తీసుకున్నాడు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన తిరుపతి జట్టు కేవలం 9.2 ఓవర్లలో ఒక వికెట్‌ను మాత్రమే కోల్పోయి 108పరుగులు చేసింది. జట్టులో దినేష్ కుమార్ 28బంతులకు 68పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ప్రకాష్‌రెడ్డి ఎన్నికయ్యాడు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్‌లో లైన్స్ క్రికెట్ క్లబ్ బెంగళూరు, ప్రసాద్ స్పోర్ట్స్ హైదరాబాద్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లను కోల్పోయి 161పరుగు చేసింది. జట్టులో ఆదిత్యరెడ్డి 58పరుగులు చేశాడు. అనంతరం బెంగళూరు జట్టు బ్యాటింగుకు దిగి 20ఓవర్లో 8 వికెట్లను కోల్పోయి 157పరుగులు చేసి గట్టి పోటీ ఇచ్చింది. తిరుపతి బ్యాట్స్ మెన్స్‌లో కౌశిక్, రాకేష్ టెక్కర్ ఇద్దరు అర్థ సెంచరీలు నమోదు చేశారు. అయినప్పటికీ మాచ్‌ను గెలిపించలేక కేవలం 5రన్స్‌తో ఓడిపోవడం జరిగింది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టులో ఆదిత్యరెడ్డిని మాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. ఈ మ్యాచ్లను నిరంతరం ఆర్‌ఎస్‌సిఎ అధ్యక్షుడైన కారుసాల నాగేశ్వరరావు, వెంకటరావు, నరసింహారావు, ప్రతాప్ తదితరుల అసోసియేషన్ సభ్యుల కనులల్లో మ్యాచ్‌లు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయి. నేడు మ్యాచ్‌లు ఉదయం శ్రీ సిసి చెన్నై వర్సెస్ వైట్ ఫీల్డ్ అకాడమీ బెంగళూరు జట్లు తెలపడతాయి. మధ్యాహ్నం బ్యాచ్‌లో ఆర్‌వైసిసి లెవెన్ హైదరాబాద్ వర్సెస్ జిఎస్టి సెంట్రల్ ఎక్సైజ్ చెన్నై జట్లు తలపడనున్నాయి.

రూ.ఐదు కోట్లతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

ప్రజాశక్తి - వేటపాలెం

గడిచిన నాలుగేళ్లలో రూ.ఐదున్నర కోట్లతో అభివృద్ధి పనులు మండలంలోని అక్కాయపాలెం గ్రామంలో చేపట్టినట్లు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తెలిపారు. మండలంలోని అక్కాయపాలెం గ్రామంలో రూ.50లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం భవనాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో వైసిపి ఇంచార్జీ కరణం వెంకటేష్ సహకారంతో 2019నుండి 2024వరకు రూ.5 కోట్ల 55 లక్షలతో చేసిన అభివృద్ధి పనుల శిలాఫలకంను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డిఈ శేషయ్య, ఎంపీడీఒ నేతాజీ, ఎ కాశీ విశ్వనాథ్, వైసిపి మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ జంగిలి రామారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, యువత అధ్యక్షులు ఆవుల అశోక్, మాజీ సర్పంచ్ కట్టా గంగయ్య, కర్ర వెంకటేశ్వర్లు, విజయ్, పులి హరికృష్ణ, జిడుగు మస్తాన్, పిట్టు పోలయ్య, ఆవుల కొండలు, షేక్ కజ్జి, షేక్ హాలీ, గవిని వెంకటరావు, బొంతగొర్ల కోటేశ్వరరావు, గవిని నాగరాజు, గవిని గోపి, గొలప్రోలు శ్రీరామ్ మూర్తి, కాటూరి నాగయ్య, ఎపిఎం శ్రీనివాసులు, సెక్రటరీలు పాల్గొన్నారు.



అక్కాయపాలెంలో బలరాంకు ఘన స్వాగతం

ఈ-క్రాప్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఈ ఏడాది రబీ సీజన్‌కు రైతులు సాగుచేసిన వివిధ రకాల పంటలను ఈ క్రాపు నమోదు చేయించుకోవాలని ఎఒ గొల్లపోతు వీరయ్య సూచించారు. ఎంపీపీ డివి లలిత కుమారి అధ్యక్షతన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. మీరయ్య మాట్లాడుతూ రైతులకు ఈ క్రాపు నమోదు ఎంతో అవసరం అన్నారు. దీనిని గుర్తించి రైతులు తప్పనిసరిగా వ్యవసాయ సిబ్బందితో ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని అన్నారు. మండల సలహా మండలి చైర్మన్ కుందేటి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాలను రైతులకు అందజేస్తుందని అన్నారు. లేకపోతే అన్ని విధాల రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లోని వ్యవసాయ సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉండి తగిన సలహాలు అందించాలని పేర్కొన్నారు. ఎంపీపీ డివి లలిత కుమారి మాట్లాడుతూ రబీ సీజన్లో రైతులు సాగు చేసిన పంటలకు చీడపీడలు ఆశించకుండా రైతులకు తగిన సలహాలు సూచనలు అందిస్తూ అందుబాటులో ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయభాస్కరి, వివిధ గ్రామాల విఎఎలు ఉన్నారు.

గొనసపూడిలో జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

బాపట్ల పార్లమెంటరీ టిడిపి, వాణిజ్య విభాగపు ఆధ్వర్యంలో చిన్నగంజాం మండలం గోనాసపుడిలో భారీ స్థాయిలో ముగ్గుల పోటీలు ఈనెల 14న భోగి పండుగ సందర్భంగా నిర్వహిస్తుట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి రూ.55555, 2వ బహుమతి రూ.25,555 ఇద్దరికి, 3వ బహుమతి రూ.10,555 ముగ్గరికి ఇవ్వనున్నట్లు వాణిజ్య విభాగం కార్యదర్శి కొండ్రగుంట హరిబాబు తెలిపారు. ఈ పోటీల్లో జిల్లాలోని మహిళలు ఎవరైనా పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలో పాల్గొనేవారికి సహాయకులుగా ఒక మనిషిని మాత్రమే అనుమతిస్తారని తెలిపారు. ముగ్గులకు అవసరమైన రంగులు, సామాగ్రి తెచ్చుకోవాలని తెలిపారు. ఆసక్తికి కలిగిన వాళ్ల 13సాయంత్రం ఐదు గంటల్లోపు పేర్లు నమోదు చేయించుకోవాలని కోరారు. ఇంకొల్లు, చీరాల మీదుగా గొనసపూడి చేరుకోవచ్చని తెలిపారు. వివరములకు 9849083710 నార్నె సత్యనారాయణ, 9704323508 విజయలక్ష్మిని సంప్రదించాలని చిన్నగంజాం మండల టిడిపి అధ్యక్షులు పొద వీరయ్య తెలిపారు.

నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరులో సంతూరు సహకారంలో వాసవీక్లబ్, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు, కొరిశపాడు, చిన్నగంజాం, ఇంకొల్లు మండలాల స్థాయిలో ముగ్గుల పోటీలు శుక్రవారం నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ ఉపాదక్షులు కొంజేటి వెంకట సురేష్ బాబు, అమరా వేణు, సుబ్బారావు, సంతూరు కంపెనీ ప్రతినిదులు పాల్గొన్నారు.



వివేకానందునికి నివాళి అర్పిస్తున్న రోటరీ ప్రతినిధులు

యువతకు వివేకానంద ఆదర్శం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీ కృష్ణ, సెక్రటరీ చప్పిడి వీరయ్య, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఉబ్బా దేవపాలన, షేక్ మహమ్మద్ రఫీ, మలాది శ్రీనివాసరావు, అన్నంనేని వెంకట్రావు, గోనుగుంట సుబ్బారావు, చుండూరి మురళీసుధాకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దేవపాలన మాట్లాడుతూ వివేకానందుడు దైవాన్వేషణ పరంపరలో రామకృష్ణ పరమహంస శిష్యుడుగా మారి సర్వ మత సామరస్యం కొరకు కృషి చేశారని తెలిపారు.

నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరులో వివేకానంద జయంతి, యువజన దినోత్సవం నిర్వహించారు. సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కామిశెట్టి శంకరరావు, ఎంఇఒ తిరుమలశెట్టి రవి, వైద్యులు జి సుబ్బారావు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సేవా సమితి ఉపాధ్యక్షులు కొల్లా శ్రీనివాసరావు, సెక్రటరీ పావులూరి శివాజీ, గండు హరిబాబు, పాఠశాలల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని ఐలవరంలోని వివేకానంద విద్యా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటంతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపకులు జంజనం హేమ శంకర్రావు మాట్లాడారు. ప్రతి ఏట అందించే వివేకనంద పురస్కారాన్ని 2024కు ఉపాధ్యాయులు ఎల్లాప్రగడ సీతాపతికి అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. ఎంపీటీసీ మురుగుడు శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి బండారు కుమారి శ్రీనివాసరావు, వామనపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

దీక్షా శిబిరం వద్దకు పోస్టుమెన్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంగన్‌వాడీలకు నోటీసులను రిజిస్టర్ పోస్టు ద్వారా విడుదల కాగా వాటిని ఇచ్చేందుకు పోస్ట్ మాన్ దీక్ష శిబిరం వద్దకు వచ్చారు. రిజిస్టర్ పోస్టులు వచ్చినవని, వాటిని సంతకం చేసి తీసుకోవాలంటూ అంగన్‌వాడీలను అభ్యర్థించాడు. అంగన్‌వాడీలు నోటీసులను తీసుకునే ప్రసక్తే లేదని తిరిగి వెనక్కు పంపించండి చెప్పడంతో పోస్ట్మాన్ వెనుదిరగక తప్పలేదు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని హెచ్చరించారు. వేమూరు ప్రధాన సెంటర్లో అంగన్‌వాడీల దీక్షలో భాగంగా శుక్రవారం కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సంతకాలను సిఎం జగన్మోహన్‌రెడ్డికి పంపించనున్నట్లు సిఐటియు నాయకులు బొన్నిగల అగస్టీన్ తెలిపారు.ధ

ప్రతి ఇంటికీ 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి- రాచర్ల

వైసీపీ పాలనలో వెనుకబడిన రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన బాబు షఉ్యరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ దోహదం చేస్తుందని టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి టీడీపీ శ్రేణులకు వివరించారు. టిడిపి మండల అధ్యక్షులు కటికే యోగానంద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అశోక్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ, జనసేనల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే అన్ని వర్గాల ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలతో భరోసా కల్పిస్తామని అన్నారు. టీడీపీ, జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను, బాబు షఉ్యరిటీ బాండ్లను ప్రతి ఇంటికి చేరేలా కృషి చేయాలని కోరారు. రాబోయే ఎన్నికలకు టిడిపి నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని అన్నారు.

సిఎం జగన్‌తో రవిశంకర్ భేటీ

ఒంగోలు అసెంబ్లీలో పోటీకి పరిశీలన?

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం జగన్‌ను తాడేపల్లిలో ఒంగోలుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కంది రవిశంకర్ శుక్రవారంనాడు కలిశారు. సిఎంఓ నుంచి అందిన పిలుపు మేరకు ఆయన వెళ్లి సిఎం జగన్‌తో భేటీ అయ్యారు. సుమారు అరగంట పాటు ఈ భేటీ సాగడం చర్చగా మారింది. వీరిద్దరి మధ్య ఈ సమయంలో సాగిన చర్చలను రాజకీయ కోణంలోనే చూస్తున్నారు. మర్యాదపూర్వకంగానే కలిశానని రవిశంకర్ చెబుతున్నారు. అయితే ఒంగోలు అసెంబ్లీ నుంచి వైసిపి తరపున రవిశంకర్‌ను పోటీలో ఉంచాలనే ఆలోచనలో సిఎం జగన్ ఉన్నట్లు చర్చ సాగుతోంది. ఈ విషయంపైనే భేటీ జరిగిందా? అనే చర్చ పార్టీ నేతల మధ్య నడుస్తోంది. మాజీ మంత్రి బాలినేనికి విధేయుడుగా ఉన్న రవిశంకర్ హఠాత్తుగా సిఎంను కలిసి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. సిఎంతో జరిగిన చర్చల



సిఎం జగన్‌ను కలిసిన రవిశంకర్

వివరాలను ఆయన వెల్లడించలేదు. గుంభనంగానే ఉంచారు. ఎందుకంటే మాజీ మంత్రి బాలినేని అభీష్టానికి వ్యతిరేకంగా ఎటువంటి నిర్ణయం తీసుకునే పరిస్థితి లేదు. బాలినేనికి ఇప్పటికే గిద్దలూరును సూచించిన తరుణంలో ఒంగోలులో రవిశంకర్ పేరును పరిశీలిస్తున్నారా? అనేదీ చూడాలి. ఏదేమైనా ఈ భేటీ రాజకీయంగానే చర్చ సాగుతోంది.

అంగన్‌వాడీలను రోడ్డున పడేయటం అన్యాయం

సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను రోడ్డున పడేయటం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. న్యాయమైన డిమాండ్ల సాధనకు ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 32వ రోజుకి చేరుకుంది. అంగన్‌వాడీలకు సమ్మెకు మద్దతు ప్రకటించిన సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ గత 32 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లు అయినా లేదన్నారు. ప్రభుత్వం అంగన్వాడీలను పండగ రోజుల్లో కూడా బజారున పడేయడం అన్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే రాజకీయ పార్టీలుగా తాము కూడా ప్రత్యక్షంగా పోరాటంలో పాల్గొంటామన్నారు. అవసరమైతే రాష్ట్ర బంద్ కూడా పిలిపిస్తామని హెచ్చరించారు. దీక్షలకు మద్దతు ఇచ్చిన మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ చిరంజీవి మాట్లాడారు. అంగన్‌వాడీ పోరాటానికి మెడికల్ రిప్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఐకె కష్ణ మోహన్. వర్కింగ్ కమిటీ మెంబర్ ఆర్ రాజు. రసూల్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం, జిల్లా అధ్యక్షులు జయరాజు, ఉపాధ్యక్షులు మోజెస్, రామారావు, అత్తింటి శ్రీను, రాఘవులు, ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి, ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం.అయ్యప రెడ్డి మల్లికార్జున సంఘీభావం తెలియజేశారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు పేతురు ఆలపించిన చైతన్య గీతాలు ఆకట్టుకున్నాయి. సమ్మెలో శ్రామిక మహిళా కన్వీనర్ పి.కల్పన, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నేతలు పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా 'శ్రీ సాయిరామ్' వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలులోని శ్రీసాయిరామ్ బాలికల జూనియర్ కళాశాలలో ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కరస్పాండెంట్ కొప్పర్తి మోహన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్ఐఒ సైమన్ విక్టర్, సిఐ వెంకటేశ్వర్లు, సినీ ఆర్టిస్ట్ నల్ల శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అంజయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.



జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కలిసి పనిచేసి.. విజయం సాధిద్దాం..

- కొండపిలో వైసిపి జెండా ఎగరవేయాలి
- రాజ్యసభ సభ్యులు, వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి



మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకతాటిపై నిలిచి పార్టీ గెలుపునకు కృషి చేయాలని, రానున్న అసెంబ్లీ ఎన్నికలలో వైసిపిని గెలిపించుకుందామని రాజ్యసభ సభ్యులు, వైసిపి రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సూచించారు. శుక్రవారం కొండపిలోని కామేపల్లి రోడ్డులో ఉన్న సీతారామ కళ్యాణమండపంలో కొండపి నియోజకవర్గ స్థాయి ఆత్మీయ పరిచ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం కొండపి నియోజకవర్గ సమన్వయకర్త, మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అద్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో నాయకుల మధ్య ఎటువంటి పొరపొచ్చాలు లేకుండా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కొండపి నియోజకవర్గంలో ఉన్న సమస్యలను స్థానిక నాయకులు తన దృష్టికి తీసుకొని వచ్చారని వాటిని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళతానని, ఆయా సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. జిల్లాలో కొండపి నియోజకవర్గానికి తొలివిడత జాబితాలో రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్‌కు టిక్కెట్ ఇవ్వడం జరిగిందన్నారు. కొండపి నియోజకవర్గం వైసిపికి కంచుకోటగా మారిందనడానికి మంత్రి సురేష్ గెలుపే నిదర్శనం కావాలన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డిని నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు.

జిల్లాకు బాలినేని అత్యంత విలువైన నాయకుడు

సభ అనంతరం విలేకర్ల సమావేశంలో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వైసిపికి బాలినేని శ్రీనివాసులరెడ్డి అత్యంత విలువైన నాయకుడని తెలిపారు. టిడిపి ప్రభుత్వం వారు దొంగ ఓట్లు సృష్టిస్తున్నారని, వాటిని వెంటనే తొలగించాలని ఎన్నికల కమిషన్‌ను కోరామన్నారు. టిడిపి వాళ్ల అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని ఎవరూ పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్, వేమూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మేరుగ నాగార్జునను ఆశీర్వదించండి

సంతనూతలపాడు: వైసిపి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించబడిన రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జునను నిండు మనసుతో ఆశీర్వదించాలని రాజ్యసభ సభ్యులు, విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఒంగోలులోని విష్ణు ప్రియ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సాయంత్రం సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన మేరుగ నాగార్జున పరిచయ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విమర్శలు చేయడం సహజమని వాటిని తిప్పి కొట్టాలని ఆయన కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ పరిచయ కార్యక్రమాన్ని వాయిదా వేయాలని ప్రస్తుత శాసనసభ్యుడు టిజెఆర్ సుధాకర్‌బాబు నిన్న మెసేజ్ పంపడం దురదష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. వైసిపి జాతీయ పార్టీ కాదని, ప్రాంతీయ పార్టీ అని గుర్తుంచుకోవాలని ప్రాంతీయ పార్టీల్లో అధ్యక్షులదే తుది నిర్ణయమని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ జగనన్నతో పాటు తననూ ఆశీర్వదించాలని కోరారు. జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిల ఆశీర్వచనాలు తీసుకొని ముందుకు సాగుతానన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ బూబేపల్లి వెంకాయమ్మ ఎంపి నందిగం సురేష్ , పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్, వైసిపి దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, జగనన్న ఫౌండేషన్ అధ్యక్షులు వీర్రాజు పాల్గొన్నారు.

హాజరుకాని నేతలు

సంతనూతలపాడు, ఎన్‌జిపాడు మండలాల పార్టీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, పి.శ్రీమన్నారాయణ, ఏఎంసీ చైర్మన్ మారెళ్ళ బంగారుబాబు, మాజీ చైర్మన్ ఇనగంటి పిచ్చిరెడ్డి ఈ సమావేశానికి హాజరుకాకపోవడం గమనార్హం.

ప్రతి ఇంటా సిరుల 'సంక్రాంతి'

- తుపాన్‌తో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం సాయం అందిస్తుంది..
- కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సంక్రాంతి పండుగతో ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా ఆకాంక్షించారు. కలెక్టరేట్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. రోలు, రోకలి, తిరగలి, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దుల ప్రదర్శన, డప్పు కళాకారుల నత్యాలు, వాయిద్యకారుల మేళతాళాలతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. ఉత్సాహభరితంగా అధికారులు, ఉద్యోగులంతా వేడుకల్లో పాల్గొన్నారు. జిల్లా అధికారులు సైతం సంబరాలలో నత్యాలు చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. కలెక్టర్ రంజిత్ బాషా, వికసిత్ భారత్ జిల్లా ప్రత్యేక అధికారి రాహుల్ మాలిక్, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, ఆయన సతీమణి రమాదేవి సంప్రదాయబద్ధంగా జ్యోతి వెలిగించి వేడుకలు ప్రారంభించారు. వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు సంప్రదాయ వస్త్రధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

కలెక్టర్ ఛాంబర్ నుంచి అతిధులకు కుంభమేళా, వేద పండితుల మంత్రోచ్ఛారణతో అధికారులు ఘనంగా ఆహ్వానం పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిపై వారిని ఊరేగింపుగా ప్రాంగణం వద్దకు తెచ్చారు. పొంగళ్లు పెట్టి అందరికీ వడ్డించారు. చేతికి అందివచ్చిన పంటలో కొత్త ధాన్యాన్ని



సంక్రాంతి సంబరాలలో కలెక్టర్, స్పెషలాఫీసర్, ఎమ్మెల్యే

రోళ్లలో వేసి రోకలితో అధికారులు దంచారు. చిన్నారులపై భోగిపండ్లు పోసి ఆశీర్వదించారు. టగ్గాఫ్ వార్‌లో జిల్లా కలెక్టర్, వికసిత్ భారత్ ప్రత్యేక అధికారి ఒక జట్టులో ఉండగా బాపట్ల శాసనసభ్యులు మరో జట్టులో ఉండి తలపడ్డారు. జిల్లా కలెక్టర్ టీం విజేతగా నిలిచింది. జిల్లా అధికారులు ఆసక్తిగా పాల్గొని అందరిలో ఉత్సాహాన్ని నింపారు. గాలిపటాలు ఎగరవేశారు. తదుపరి ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్, లెమన్ అండ్ స్పూన్ పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి అతిథుల నుంచి బహుమతులు అందజేశారు.

సంక్రాంతి సంబరాలను ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహిస్తుందని కలెక్టర్ చెప్పారు. జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలోకి ఆనందాన్ని తెచ్చిందన్నారు. శాస్త్రీయంగా సూర్యుడు మకర రేఖలోకి వెళ్తున్న తరుణంలో మకర సంక్రాంతిగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు జరుపుకుంటారని, ఇతర రాష్ట్రాలలోనూ సంక్రాంతి పండుగ ఎంతో వైభవంగా జరుగుతుందన్నారు. ముఖ్యంగా రైతులకు పంట చేతికొచ్చే సమయం కనుక గ్రామాలలో ఎంతో ఆనందంగా రైతులు జరుపుకుంటారని ఆయన వివరించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఇలాంటి వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఇటీవల తుఫానుతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం కచ్చితంగా సహాయం అందిస్తుందన్నారు. సంక్రాంతి పండుగ వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని వికసిత్ భారత్ జిల్లా ప్రత్యేక అధికారి రాహుల్ మాలిక్ చెప్పారు. అందరూ కలిసి ఇలా పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ముందుకు వెళ్లాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు. జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రైతులు క్షేమంగా ఉంటే ప్రజలంతా సుభిక్షంగా ఉంటారని శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత అన్నారు. సంక్రాంతి పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషదాయకమన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలలో మరింత ఆనందాన్ని నింపాలని బాపట్ల శాసనసభ్యులు కోనా రఘుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేష్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ ఏవో కె గోపికష్ణ, జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.